## బాలాత్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు

**బత్తలపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



బాలా త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు

దేవి నవరాత్రులలో మొదటి రోజున బాలా త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో అమ్మవారిని దర్శించిన భక్తులు పులకించిపోయారు. దశరా నవరాత్రులలో భాగంగా నవరాత్రి వేడుకలు మండ కేంద్రంలో గురువారం ఘణంగా ప్రారంభమయ్యాయి. మండలకేంద్రంలోని ధర్మవరం రోడ్డులో ఫ్రెండ్స్ అసోషియేషన్ దుర్గామాతా కమిటీ వారు ఏర్పాటు చేసిన దేవిమాతకు వేదపండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా తాడిపత్రి రోడ్డులోని శ్రీ లలితా త్రిపుర సుందరి సమేత ఓంకారేశ్వర దేవాలయం లోనూ నవరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. రామాపురం గ్రామంలోని షిరిడి సాయి ఆలయంలో దేవిభాగవతంను తొమ్మిది రోజుల పాటు చదవనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ధర్మవరం రోడ్డులో ర్పాటుటు చేసిన దుర్గామాతను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో విద్యుత్ దీపాలంకరణలు చేయడంతో చూపరులను ఆకట్టుకుంటోంది. దాదాపు 11రోజులపాటు జరిగే వేడుకలలో అమ్మవారిని వివిధరకాల అలంకరణలో ప్రత్యేక పూజీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. లలితాత్రిపురసుందరి సమేతఓంకారేశ్వరి ఆలయంలో నిర్వహించనున్న నవరాత్రులలో అమ్మవారికి భక్తులు ఎవరైనా సారె, ఒడి బియ్యం సమర్పించవచ్చునని ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పిటిసి కోటిసుధలు భక్తులనుకోరారు. దుర్గామాత ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజాకార్యక్రమాలలో మాజీఎంపిపి జక్కంపూడి సత్యనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వరచౌదరి, కమిటీ సభ్యులు రంగానాయుడు, జాంపుల భాస్కర్, చల్లా ఓబుళనాయుడు, జాస్తి చిట్టి, వినయ్, ముల్లగూరి సతీష్, తాళ్లూరి సతీష్, లక్ష్మణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలు

**బత్తలపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



ప్రమాదంలో గాయపడిన వీరాంజనేయులు, అరుణ్‌లు

బత్తలపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరువురికి తీవ్రగాయాలయ్యాయి. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు పెద్దపప్పూరు మండలం సోమనపల్లికి చెందిన కోనంకి రామాంజనేయులు, కోనంకి అరుణ్‌లు బత్తలపల్లి వైపు నుండి కారులో అనంతపురం వెళుతున్నారు. కారు అనంతపురం రోడ్డులోని బైపాస్ మలుపులోకి చేరగానే అనంతపురం వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొనింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసి బత్తలపల్లి ఆర్డీటికి తరలించారు. ఈ ప్రమాదంలో కోనంకి వీరాంజనేయులు, కోనంకి అరుణ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ

**బత్తలపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



నూతన ఎంపిడిఓకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

బత్తలపల్లి మండల ఎంపిడిఓగా నరసింహానాయుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. బత్తలపల్లి ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తోన్న సాయిమనోహార్ బడిలీపై ధర్మవరంకు వెళ్లడంతో లేపాక్షి ఎంపిడిఓగావిధులు నిర్వహిస్తోన్న నరసింహనాయుడు ఇక్కడికి విచ్చేశారు. దీంతో కార్యాలయ సిబ్బంది నూతన ఎంపిడిఓను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండల టిడిపి నాయకులు సైతం ఎంపిడిఓను కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిడిఓను కలసిన వారిలో రైతు సంఘం అధ్యక్షులు చల్లా శ్రీనివాసులు, జక్కంపూడి నాగభూషణ, సంగాల సూరి, సుబ్బరాయుడు, లింగారెడ్డిపల్లి ఓబుళనాయుడు తదితరులు వున్నారు. ఈ సందర్భంగా వారు మండలంలో నెలకొన్న సమస్యలను ఎంపిడిఓ దృష్టికి తీసుకువెళ్లారు.

## ఎమ్మెల్యే సునీతమ్మను పరిటాల శ్రీరామ్‌ను గౌరవ గౌరవపూర్వకంగా కలిసిన ఎక్సైజ్ సీఐ , ఎస్సై



పరిటాల సునీతకు,పరిటాల శ్రీరామ్‌కు పుష్పగుచ్చాలు అందజేస్తున్న దృశ్యాలు

**చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

చెన్నేకొత్తపల్లి సర్కిల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ సిఐ ఫరూక్ అజామ్ అలాగే ఎస్ఐ శివకుమార్ గురువారం, వెంకటాపురంలోని, ఎమ్మెల్యే, నివాసంలో రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతలమ్మ, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ని గౌరవ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## గంగినేపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రాం..

**చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండల పరిధజలోని గంగినేపల్లి సచివాలయంలో గురువారం డాక్టర్ ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగినేపల్లి సబ్‌సెంటర్ పరిధిలోని వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి, గ్రామంలోని రోగులకు మందులు పంపిణీ చేశారు.



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

సందర్భంగా డాక్టర్ ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచనలు ఇచ్చారు. రాత్రి వేళల్లో దోమతెరలు ఉపయోగించు కోవాలని ఇళ్లల్లో వేపాకుతో పొగ పెట్టు కోవాలన్నారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు మీ చెంతకురావని అన్నారు. జ్వరాలు ఏమైనా వస్తే సమీపంలోని గ్రామీణ హెల్త్ సెంటర్ వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించు కోవాలని డాక్టర్ ప్రశాంత్ కుమార్ అన్నారు. వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు చేసి రోగ తీవ్రతను బట్టి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆరోగ్య కార్యకర్తలు రెఫర్ చేసిన ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిహెచ్‌ఓ ఐశ్వర్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఏఎన్ఎం కృష్ణమ్మ, గణేఎం, రాజేశ్వరి, ఎ.రాజేశ్వరిలు పాల్గొన్నారు.

## పనుల గుర్తింపు గ్రామ సభలు

### ఉపాధిహామీ పేదలకు వరం :జడ్పిటిసి ఉమేష్

**అగళి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

కూలీలకు ఉపాధి కల్పించడం కోసం పనులను గుర్తించే విధంగా 13 పంచాయితీల పరిధిలో గ్రామ సభలను నిర్వహించారు. అగళి ఉపాధిహామీ గ్రామ సభలకు జడ్పిటిసి ఉమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కూలీలు ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఇది పేదలకు వరం అని అన్నారు. కూలీలు ఎంత బాగా పని చేస్తే అంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎన్ని పనులు అడిగినా ఇవ్వడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దొక్కలపల్లి ఉపాధిహామీ గ్రామ సభలో కన్వీనర్‌కుమారస్వామి పాల్గొన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామ సభలో నాయకులు శ్రీనివాసాచార్, కృష్ణప్ప, సిఐ గిరి, రఘు తదితరులు పాల్గొన్నారు. అగళి గ్రామ సభలో ఎంపిడిఓ యాదవేంద్ర, ఏపిఓ శివన్న, కార్యదర్శి రంగనాథ్, నాయకులు రాజన్న, జయరామప్ప, రవికుమార్, శివన్న, కోడిపల్లిలో రమేష్, మల్లికార్జున, ఇరిగేపల్లిలో సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, మంజునాథ్, నర్సాంబుదిలో గోవిందప్ప ఇలా మండల వ్యాప్తంగా ఆయా సచివాలయ పరిధజలో గ్రామ సభలు నిర్వహించి కూలీలకు పనులను గుర్తించారు.

## రామగిరి ఎంపిడిఓగా ఆజాద్

**రామగిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



నూతన ఎంపిడిఓకు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

రామగిరి ఎంపిడిఓగా ఆజాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఎంపిడిఓ ఆజాద్ మాట్లాడుతూ.. అధికారులతో సమన్వయంతో వెళ్లి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో మండల అభివృద్ధి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతానన్నారు.

## ఎంపిడిఓకు సన్మానం

**అగళి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



సన్మానం చేస్తున్న జడ్పిటి

అగళి మండలానికి నూతనంగా వచ్చిన ఎంపిడిఓ యాదవేంద్రకు జడ్పిటిసి ఉమేష్, ఇతర నాయకులు పూలమాలలతు, శాలువాతో సత్కరించారు. అగళి మండలానికి మంచి సేవలను అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## గోరంట్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**- టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు వినతి**

**గోరంట్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న టిడిపి నాయకులు

గోరంట్ల మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించాలని గోరంట్ల మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో కన్వీనర్ సోమశేఖర్ నేతృత్వంలో తహాశీల్దార్ మారుతి ప్రసాద్‌కు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సోమశేఖర్ మాట్లాడుతూ గోరంట్ల మండలం ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతి పెద్దమండలమని ఇక్కడ అత్యధిక మంది జనాభా వ్యవసాం మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సరైన వర్షపాతం లేక పంటలు సరిగా పండక రైతులు గిట్టుబాటు ధర లభించక అష్టకష్టాలు పడుతూ వ్యవసాయం వదిలి బెంగుళూరుకు ఇతర సిటీలకు వలస వెళుతున్నారన్నారు. ఇటీవల రైతులు సాగుచేసిన పంటలు కూడా వర్షాలులేక ఎండిపోవడం జరిగిందన్నారు. గోరంట్ల మండల ప్రజలకు తాగునీరు కూడా సమృద్ధిగా లభించడంలేదని ఇక్కడ కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయని కావునా గోరంట్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి మండలంలోని రైతులు, ప్రజలు ఆదుకోవాలని గోరంట్ల ప్రజలకు తాగు, సాగునీరు అందించడానికి జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాచనపల్లి బాలకృష్ణచౌదరి, మాజీ సర్పంచు నరేష్, ఉత్తమరెడ్డి, కన్నారెడ్డి, గోల్డ్‌షాప్ నిమ్మల శ్రీధర్, పసుపులేటి శ్రీనివాసులు, మెడికల్‌స్టోర్ శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ రాజారెడ్డి, సుబ్రమణ్యం, కిషోర్‌రాయల్, మాజీ జెడ్‌పిటిసి గోపాల్‌రెడ్డి, రుషభ, బొబ్బిలి రాము, చంద్రారెడ్డి, కమ్మవారిపల్లి మాజీ డీలర్ వెంకటేష్, కమ్మలవాండ్లపల్లి శ్రీనివాసులు, అజ్జు, ఉస్మాన్, తాటిమాకులపల్లి శీనా, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల మండల ఎంపిడిఒగా నరేంద్రకుమార్ బాధ్యతల స్వీకరణ

**గోరంట్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపిడిఒ నరేంద్రకుమార్

గోరంట్ల మండల ఎంపిడిఒ నరేంద్రకుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టిన బదిలీల్లో భాగంగా హిందూపురంలో ఎంపిడిఒగా బాధ్యతలు నిర్వహిస్తూ గోరంట్ల మండలానికి ఆయనను ఉన్నతాధికారులు బదిలీ చేశారు. గతంలో పనిచేస్తున్న ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా నల్లచెరువు మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

**గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో జరిగిన అండర్-19 అథ్లెటిక్స్ 800 మీటర్ల పోటీల్లో గుత్తి హైస్కూల్‌కు చెందిన కళ్యాణి అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిడిలు సరోజ, శకుంతల, శ్యామల తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినికి హైస్కూల్ హెచ్ఎం ఉషారాణి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం →



## యల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న పరిటాల సునీత

**రామగిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



అమ్మవారిని దర్శించుకుంటున్న పరిటాల సునీత కుటుంబ సభ్యులు

స్వస్తి శ్రీ క్రోది నామ సంవత్సరం, దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా వెంకటాపురంలో వెలసిన యల్లమ్మ అమ్మవారు గురువారం బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.

## జెసి దృష్టికి గోరంట్ల మండల కరువు సమస్య

**గోరంట్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



జెసికి ఫిర్యాదు చేస్తున్న గోరంట్ల టిడిపి నాయకులు

గోరంట్ల మండల కరువు సమస్యనపై జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి కరువు మండలంగా ప్రకటించాలని గోరంట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సోమశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, ఉత్తమరెడ్డి, బాలకృష్ణ, నరేష్, కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, నిమ్మల శ్రీధర్, పులేరు సుబ్రమణ్యం, తదితరుల ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గోరంట్ల మండలంలో పంటలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని ప్రస్తుతం ఇదే పరిస్థితి కొనసాగుతోందని వాటిని దృష్టిలో వుంచుకుని గోరంట్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వారు జెసి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రాము, కిషోర్‌రాయల్, వాల్మీకి సోమశేఖర్, అజంతుల్లా, వేణు, కమ్మవారిపల్లి వెంకటేష్, రాఘవనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



పత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాల్లో గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలకు సంబంధించి ఆహ్వానపత్రికలను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి కిషోర్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధాదేవి, తదితరులు ఆవిష్కరించారు. అదేవిధంగా శ్రీషిరిడిసాయిబాబా దేవస్థానంలో సాయినాథునికి పసుపు కుంకుమలతో అలంకరించారు. శ్రీగౌతమేశ్వర దేవస్థానం, తదితర ఆలయాల్లో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయా ఆలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## జె.సి ప్రభాకర్‌రెడ్డికి ఘనస్వాగతం

**గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



జె.సికి ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

గుత్తి మండల శివారులోని కరిడి కొండ సమీపంలో గురువారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డికి టిడిపి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆయన అభిమానులు దాదాపు 500 కార్లతో భారీ ర్యాలీగా శివారు ప్రాంతానికి చేరుకున్నారు. ఈసందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి బాచుపల్లి సుంకులమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులు రావడంతో కోలాహల వాతావరణం కానవచ్చింది.

## యాజమాన్యపద్ధతులతో మంచి దిగుబడి సాధించండి

**- పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఏఓ**

**అమరాపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త**




పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని నిద్రగట్ట గ్రామ పంచాయతీలో గురువారం మండల వ్యవసాయాధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో యాజమాన్యపద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రైతులకు సబ్సిడీ విత్తనాల గురించి వివరించారు. పంటల సాగు, వాటికి వచ్చే రోగాలు, నివారణ చర్యల గురించి వ్యవసాయాధికారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు హాజరై వారి శాఖల్లో జరుగుతున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. అనంతరం స్థానిక రైతు భరోసా కేంద్రంలో సర్పంచు సమక్షంలో వ్యవసాయ అసిస్టెంట్ శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేకన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికారులు, సిరికల్చర్ అధికారి వేణుగోపాల్‌నాయక్, పశుసంవర్ధకశాఖ కరిష్మా, అగ్రికల్చర్ అసిస్టెంట్ శంకర్‌గౌడ్, నిద్రగట్ట పంచాయతీ సర్పంచు లోకేష్, రైతు సేవా కేంద్రాల అధికారులు రంగనాథ్, పవిత్ర, ప్రకృతి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి నీలావతి మృతి

**గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల మాజీ ఎంపిపి నీలావతి (60) అనారోగ్యం కారణంగా మృతి చెందారు. మృతురాలికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు. ఆమె మృతి పట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, మాజీ సర్పంచు హుసేన్ పీరా, తదితరులు తమ ప్రగాఢసంతాపం వ్యక్తం చేశారు. ఆమె గతంలో కాంగ్రెస్ పార్టీ ఎంపిపిగా పనిచేశారు.

## ఉపాధి హామీ కింద పనుల గుర్తింపుపై గ్రామసభలు

**అమరాపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



గ్రామసభలో మాట్లాడుతున్న దృశ్యం

మండలంలోని అగ్రహారం, వలస, మద్దనకుంట, నిద్రగట్ట, హాలుకూరు, శివరం, తదితరనగ్రామ పంచాయతీల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో పనులు చేపట్టేందుకు పనుల గుర్తింపుకు గ్రామసభలను గురువారం నిర్వహించారు. అగ్రహారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో స్థానిక సర్పంచు రామన్న, గ్రామ కార్యదర్శి ఈరన్న, ఉపాధి హామీ జెఇ జగదీష్, టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతరాయ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఇ జగదీష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టేందుకు గుర్తింపు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు, జాబ్‌కార్డు కలిగిన కూలీలు వంద రోజుల పనులు కల్పించడానికి కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 10వతేదీ నుండి పనులు ప్రతిపాదినలో సిద్దం చేసి జిల్లా కలెక్టర్ ఆమోదం కోసం పంపనున్నట్లు తెలిపారు. గ్రామ కార్యదర్శి ఈరన్న మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను గ్రామ పంచాయతీ ఆమోదం మేరకు చేపట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతరాయ మాట్లాడుతూ పనుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అగ్రహారంలో పలు సమస్యలను గ్రామస్తులు, కూలీలు అధికారుల దృష్టికి తీసుకరాగా సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి నరేష్‌బాబు, నిద్రగట్ట సర్పంచు లోకేష్, హాలుకూరు సర్పంచు శివలింగప్ప, కార్యదర్శి మహేష్, మద్దనకుంట గ్రామ కార్యదర్శి జీవన్, టెక్నికల్ అసిస్టెంట్ మంజునాథ్, స్థానిక నాయకులు, రైతులు, గ్రామ సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోరాటల ఫలితమే చెత్తపన్ను రద్దు

**గుంతకల్లు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న బి.శ్రీనివాసులు

సిపిఎం పార్టీ చేసిన పోరాటాల ఫలితమే రాష్ట్ర ప్రభుత్వం చెత్త పన్ను రద్దు చేసిందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన చెత్త పన్ను విధానాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలో ప్రతి వార్డులో పాదయాత్ర రిలే, నిరవధిక నిరాహారదీక్షలతో పాటు మున్సిపల్ కార్యాలయం ముట్టడి వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పెరిగిన నిత్యావసరవస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు చెత్త పన్నుతో అదనపు భారం మోయాల్సి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానం మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పన్ను రద్దు చేయడం హర్షించతగ్గ విషయమన్నారు. పెంచిన ఆస్తి పన్నులు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కసాపురం రమేష్, సాకే నాగరాజు, పట్టణ కమిటీ సభ్యులు సురేంద్ర, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

**గుంతకల్లు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



రైతులకు అవగాహన కల్పిస్తుననపఓ స్వాతి

రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయాధికారిని స్వాతి అన్నారు. గురువారం మండలంలోని సంగాల, దోనముడికి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి, మట్టిఆవశ్యకతగురించి రైతులకు వివరించారు. పంటల నమోదు చేయించుకున్న ప్రతి రైతు ఈకెవైసి చేయించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు.

## 5,6 తేదీల్లో ఆర్టీసీ బస్ పాస్‌ల జారీ నిలిపివేత

**-ఉరవకొండ డిపో మేనేజర్ బాలాజీ దయాల్**

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

ఈనెల 5, 6 తేదీల్లో ఏపిఎస్ ఆర్టీసీ సంస్థ ద్వారా బస్ పాసుల జారీను పూర్తిగానిలిపివేయడం జరుగుతుందని ఈవిషయాన్ని విద్యార్థులు, ప్రయాణీకులుగమనించి సహకరించాలని ఉరవకొండడిపోమేనేజర్ బాలాజీ దయాల్ తెలిపారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదలచేశారు. ఆర్టీసీ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎపిఎస్ఆర్‌టిసిపిఎస్ఎస్.ఇన్ సాఫ్ట్ వేర్ ఆధునీకరణ చేస్తున్నందున బస్‌పాస్ జారీ సేవలను నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈనెల 7వ తేదీనుండి ఇదివరకటి తరహాలో బస్‌పాస్‌ల కౌంటర్లలో బస్‌పాస్‌ల జారీ కొనసాగుతుందని వివరించారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**గుడిబండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని జంబలబండ, కొంకల్లు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ, అనుబంధ శాఖలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. అనంతరం వేరుశనగ, రాగి పంట పొలాలను సందర్శించి వాటిలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్య రక్షణ చర్యలు గురించిరైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జంబులబండ సర్పంచు నరసమ్మ, కవితా ఓబన్న, వ్యవసాయ అధికారి మీర నరేష్, రైతు సేవ కేంద్రం అధికారులు నాగేష్, సంధ్య, వెటర్నరీ అసిస్టెంట్ హరీష్, ఈరన్న, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గుడిబండలో ఈ నెల 5న సర్వసభ్య సమావేశం

**గుడిబండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

గుడిబండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 5వ తేదిన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు జరిగే సర్వసభ్య సమావేశానికి మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరవ్వాలని తెలిపారు. అలాగే అధికారులు, తమ శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అన్నారు.

## గుడిబండలో గ్రామసభ

**గుడిబండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

గుడిబండ మండల కేంద్రంలోని సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి ప్రకాష్ గ్రామాభివృద్ది కోసం చేయవలసిన పనులను గ్రామ ప్రజల సమక్షంలో గుర్తించి ఆమోదించారు. అలాగే గ్రామంలో పరిశుభ్రత పాటించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోశశిధర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

